## 66

# ఆత్మయొక్క గృహము

## (21:9-21)

గృహము – ఎంత రమ్యమైన మాట! "గృహమున్నచోట హృదయం ఉంటుందని" ఎవరో అన్నారు. గృహము "మనము ప్రేమించే" చోటు అని, "మన కాళ్లు దాన్ని వదలవచ్చును గాని మన హృదయాలు దాన్ని విడువవు" అని Oliver Wendell Holmes అన్నాడు.[1] "మధ్య సుఖాలు రాజు భవనాలలో మనం తిరుగవచ్చు, అది ఎంత దీనస్థితిలో ఉన్నా, గృహంవంటి స్థలమేదీలేదు" అని John Howard Payne రాశాడు.[2]

భూసంబంధమైన గృహాలు ఎంత అద్భుతంగా ఉన్నా, మనలో ఎక్కువమంది పైనున్న గృహంకొరకు వాంఛ కలిగియుంటారు. "ప్రభువునొద్ద నివసించడానికి" యిష్టపడినట్టు ప్రభువు చెప్పారు (2 కొరింథీయులకు 5:8) – ఈ స్థలాన్నే జ్ఞాని "నిత్యమైన ఉనికి పట్టు" అని అన్నాడు (ప్రసంగి 12:5) దీన్ని James Rowe "ఆత్మ యొక్క గృహము" అని పిలిచాడు:

> బహుమతికొరకు మనం ప్రయాస పడినట్టయితే,
> మన ప్రయాసలు ముగిసిన తరువాత,
> మన ఆత్మలకు విశ్రాంతి యివ్వబడుతుంది,
> నిత్యత్వపు తీరముపై.
>
> ఆత్మయొక్క గృహము, రమ్యమైన గృహము,
> అక్కడ మనం విశ్రమిస్తాం, ఎన్నడూ ఊరక తిరుగ పనిలేదు;
> ప్రతి విచారాలనుండి విడుదల, సంతోషము, ప్రకాశము,
> యేసు అక్కడున్నారు, ఆయన దీపమైయున్నాడు. ...[3]

ప్రకటన 21:9నుండి 22:5వరకు కన్పించే "ఆత్మ గృహము" యొక్క కొన్ని లక్షణాలను వివరంగా చెప్పడమే ఈ పాఠంయొక్క ఉద్దేశం. అలా మనం చేసేటప్పుడు, సింబాలిక్ భాష ఉపయోగింపబడినట్టు గ్రహించాలి. New Guineaలోని స్థానికులకు ఎస్కిమొవారి మంచుతో కట్టె గుడిసెను ఎలా వర్ణించగలవు? ఎడారి సంచారులకు మిన్నెసొటాలోని తటాకాలను నీవు ఎలా వర్ణిస్తావ్?[4] ఒక అంతస్థుకంటె ఎక్కువ ఎత్తుగల కట్టడాలను ఎన్నడూ చూడని ఒక బాలునికి న్యూయార్క్ పట్టణాన్ని ఎలా వివరిస్తావు? ప్రతి సందర్భంలోను నీ వర్ణన వాస్తవంకంటె తక్కువగానే ఉంటుంది. యోహాను పరలోకాన్ని వివరించ ప్రయత్నించడంలో కూడ అదే నిజం.

క్రైస్తవ భార్య భర్తలకు అనేక సంవత్సరాల క్రిందట ఒక అందమైన బాలిక జన్మించింది. కొన్ని వారాలు గడిచిపోయిన తరువాత, ఆమె దృష్టిలో సమస్య ఉన్నట్టు తల్లిదండ్రులు

పసిగట్టారు, "మీ కుమార్తె మేరి దాదావు గుడ్డిదే, ఆమె ఎన్నడూ చూడలేకపోవచ్చు" అని ఒక కండ్ల వైద్యుడు వారికి చెప్పి, "ఆమెకు పండ్రెండేండ్ల వయస్సువచ్చిన తరువాత ఆపరేషన్ చేస్తే, దాదాపుగా ఆమెకు తిరిగి సహజమైన చూపు రావచ్చునని" ఆ డాక్టరు అన్నాడు.

ఆ పండ్రెండు సంవత్సరాలు ఓపిక పట్టియుండడానికి ఆమె తల్లిదండ్రులు ఎంతగా తపించారో, ఎట్టకేలకు, మేరి 12 సంవత్సరాల ప్రాయానికి వచ్చినప్పుడు, యూరప్‌లోని లీడింగ్ సర్జన్ను ఒకని పట్టి ఆపరేషన్ ఏర్పాట్లు చేశారు. Alps (ఎత్తయిన కొండల ప్రదేశం)లోని ఒక హాస్పత్రిలో ఆపరేషన్ జరగాలి. ఆపరేషన్ కాలంలో మేరి తల్లి ఆమెను పట్టుకొని, ఆమె మనస్సును ప్రక్కకు తప్పించగోరి, వారి చుట్టునన్ను పర్వాతాలను గూర్చి మాట్లాడింది.

సర్జరీ (ఆపరేషన్) ముగిసినతోడనే, తల్లిదండ్రులు, సర్జన్, నర్సులు ఆతురతతో వేచియున్నారు, చివరికి కట్లు విప్పదీసే సమయం వచ్చింది. మేరి చూచిన మొదటి దృశ్యం తన కిటికీ వెలుపల కన్పించే భీకరమైన శిఖరము. తన చెక్కెళ్లమీద కన్నీరు కారుతూ ఉండగా, "అమ్మా ఈ లోకం యింత రమ్యమైనదని నాకు ఎందుకు చెప్పలేదు?" అని అడిగింది.

మేరి యొక్క తల్లి తన బిడ్డను చేతుల్లోనికి లాక్కుంటూ, "మేరి, నేను చెప్ప ప్రయత్నించాను గాని, నాకు చెప్పను చేతకాలేదమ్మా" అని ఆమె బదులిచ్చింది!

అదే విధంగా, విమోచింపబడిన దేవుని బిడ్డ మహిమ గృహానికి చేరుకున్నప్పుడు, "యోహానా, సహోదరుడా, యిక్కడ యింత రమ్యంగా ఉన్న సంగతి ఎందుకు చెప్పలేదు?" అని మనం అడిగితే, "చిన్న పిల్లలారా, ప్రకటన గ్రంథంలో దీన్ని చెప్ప ప్రయత్నించాను, కాని నేను చెప్పలేకపోయాను" అని అతడు బదులిస్తాడు.[5]

20వ అధ్యాయంతో నేను పెనుగులాడేటప్పుడు. సొలొమోనుకున్న మనస్సు నాకుంటే బాగుండునని తలంచాను. 21-22 అధ్యాయాలను నేను వ్రాసేటప్పుడు దావీదుకున్న భాష నాకుంటే బాగుండునని తలంచుతాను. ఈ అధ్యాయముల సింబాలిజం మీరు గ్రహించేలా సహాయపడడానికి నా ఛాయాశక్తుల కృషిచేస్తాను. అలా నేను చేసిన తరువాత, పరలోకం *నిజంగా* ఎంత ఆశ్చర్యంగా ఉంటుందో మనం అబ్బురపడతాం!

ఈ పాఠం 21:9-21 మీదను, తరువాతది 21:22-22:5 వరకును ఉంటాయి. ఈ పాఠంలో ఆ పట్టణం ఎంత అందమైనదో దాని మీద మొగ్గుచూపుతాను.

## అబ్బురమైన దృశ్యము (21:9-11ఎ)

మన లేఖనం యిలా ఆరంభమౌతుంది, "అంతట ఆ కడపటి యేడు తెగుళ్లతో నిండిన యేడు పాత్రలను పట్టుకొనియున్న యేడుగురు దేవదూతలలో ఒకడు వచ్చి - ఇటు రమ్ము, పెండ్లికుమార్తెను,[6] అనగా గొఱ్ఱెపిల్లయొక్క భార్యను నీకు చూపెదనని నాతో చెప్పి" (వ. 9). ఈ సందర్భం కొరకు ఏర్పాటు చేసికొన్న వర్తమానికుడు వింతగా ఉన్నాడు: ఉగ్రత పాత్రలను కుమ్మరించిన ఏడుగురు దూతలలో యితడొకడు. పాత్రలు పగతీర్చుకొనడంతోను, నిరీక్షణలేమితోను పొత్తు కలిగియుండగా, ఈ వర్తమానము

విజయంతోను, నిరీక్షణతోను కూడియుంది. ఈ దూతను సెలెక్ట్ చేసి కొనడంలో పాత "మహా" బబులోనుకును, మరియు నూతన పరిశుద్ధ యెరూషలేముకును మధ్య తారతమ్యం చూపడానికి కాబోలు 17:1లో ఉగ్రత పాత్రలు పట్టుకొనియున్న ఏడుగురు దూతలలో ఒకడు, "నీవిక్కడికి రమ్ము, విస్తార జలములమీద కూర్చున్న మహా వేశ్యకు చేయబడు తీర్పు నీకు కనుపరచెదను" అని యోహానును పిలిచాడు. ఇప్పుడు కూడ ఆ ఏడుగురు దూతలలో ఒకడు (ఒకవేళ ముందటివాడే కావచ్చు) "–ఇటు రమ్ము, పెండ్లి కుమార్తెను, అనగా గొఱ్ఱెపిల్లయొక్క భార్యను నీకు చూపెదనని" యోహానును పిలిచాడు.

పూర్వకాలము, మోషే పిస్గా కొండ ఎక్కి వాగ్దాన భూమిని చూడ అనుమతించబడ్డాడు (ద్వితీయోపదేశకాండము 3:27; 34:1). ఆలాగే, "**ఆత్మ**వశుడైయున్న[7] యోహానును దూత యెత్తయిన గొప్ప పర్వతము మీదికి"[8] తీసికొనిపోయి, "యెరూషలేము అను పరిశుద్ధ పట్టణము దేవుని మహిమగలదై పరలోకమందున్న దేవుని యొద్దనుండి దిగి వచ్చుట[9] (అతనికి) చూపెను" (10, 11ఎ వచనాలు). (పేజీ 171 చూడు.)

## ప్రకాశమానమైన పట్టణం (21:11, 15, 16బి, 18బి, 21బి)

దిగివస్తున్న పట్టణము ప్రశస్తమైన ఆభరణంలా మినుకు మినుకుమంటూ ప్రకాశిస్తుంది: "దానియందలి వెలుగు ధగధగ మెరయు సూర్యకాంతమువంటి అమూల్య రత్నమును పోలినది" (11బి వ.). యోహాను చూచింది "దేవుని మహిమ" (11ఎ వ.). ఆరంభపు సింహాసన దృశ్యంలో, దేవుడు "సూర్యకాంత పద్మరాగమును పోలినవాడు" (4:3). ఇక్కడ, సృజింపబడినది సృష్టికర్తయొక్క స్వభావాన్ని ధరించినట్టుంది. దానికి కూడ "సూర్యకాంత పద్మరాగమును పోలిన ప్రకాశము ఉంది." ఇంద్రధనుస్సు యొక్క రంగులను విరజిమ్ము రత్నములయొక్క మెరుపును ఆలోచించు.[10]

ఆ పట్టణమును, దాని గుమ్మములను, దాని గోడలను కొలవడానికి ఆ దూతయొద్ద "బంగారు కొలకర్ర ఉంది" (15 వ.).[11] ఆ పట్టణం యొక్క సైజు దడ పుట్టించేదిగా ఉంది: "అతడు ఆ కొలకఱ్ఱతో పట్టణమును కొలువగా దాని కొలత యేడు వందల యేబది కోసులైనది" (16బి వ.; NIV). ఆ పట్టణము చచ్చవుకమైనది, దాని పొడవు దాని వెడల్పుతో సమానము.[12] "ఆ పట్టణము 1500 మైళ్లు" అని NASB అంది.[13] – ప్రతి దిశలోను, అంటే 1500 మైళ్ల వెడల్పు, 1500 మైళ్ల పొడవు, 1500 మైళ్ల ఎత్తు.

1500 మైళ్లు అంటె, "లండన్‌కు ఏథెన్సుకు మధ్యనున్న దూరం, రమారమి న్యూయార్క్‌కు, హూస్టన్‌కు గల మధ్య దూరం; ఢిల్లీకిని, రంగూనుకును మధ్యనున్న దూరం, ఎడిలైడుకును, డార్విన్‌కును మధ్యగల దూరం!"[14] 1500 మైళ్లకు అంటే, టెక్సాస్ రాష్ట్రం అంతటికంటే "8.4 సార్లు ఎక్కువ మరియు ఆస్ట్రేలియా గాని, యూరప్ గాని అంతటి కంటె పెద్దది."[15] పైగా ఈ పట్టణం 1500 మైళ్ళు ఎత్తు! వంద అంతస్థుల బిల్డింగ్ ఎలాగుంటుందో. (అంత ఎత్తయినది లోకంలో బహు కొద్దే.) ఉత్తర అమెరికా అంతటిని కవర్ చేసేవరకు పెంచుతునే ఉండు 150 అంతస్థుల బిల్డింగును ఊహించు.

దాని పరిమాణం విషయంలో అబ్బురపడు. ఆలాటి సైజులో 150 అంతస్థుల సైజుకు పెంచు. దానియందు ఆశ్చర్యపడు. పదిహేను వందల మైళ్లలో ఆలాటిది *90* బిల్డింగులను తగిలించు! ఈ పట్టణంలాంటిది భూమిమీద ఎక్కడే ఉండదు అనేది అల్పమైనది!

16బి వచనంలో వింతైన కొలతలతో – పట్టణాన్ని గూర్చి రెండు వాస్తవాలు చెప్పబడ్డాయి. మొదటిది, పట్టణం "పన్నెండు" అనే సంఖ్యను ఉపయోగించబడినందున అది పరిపూర్ణమైనది. ప్రకటనలోని ఈ భాగం పన్నెండు అనే సింబాలిక్ సంఖ్యలో ప్రాధాన్యత కలిగియుంది (21:12, 14, 21; 22:2). "పన్నెండు" – దేవుని సంఖ్య ("మూడు"), సృష్టికి అంకె ("నాలుగు") – సంపూర్ణత లేక సంపూర్ణత.[16] పెద్ద చేయబడిన సంఖ్య "పన్నెండు వేలు" పూర్ణమైన సంపూర్ణత[17] పట్టణం ఘనపరిమాణంలో ఉన్న వాస్తవంచే[18] పట్టణం యొక్క మచ్చలేనిస్థితి ఉద్రేకపూర్వకంగా చెప్పబడింది. ఘనపరిమాణము పరిపూర్ణతకు గురుతుగా ప్రాచీనకాలంవారు భావించారు. దేవాలయంలోని అతి పరిశుద్ధస్థలము పరిపూర్ణమైన ఘనపరిమాణం గలదైయుంది (1 రాజులు 6:20 చూడు), నూతన యెరూషలేము కడపటి "అతిపరిశుద్ధ స్థలంగా" పిలువబడింది.

రెండవది, ఆత్యాశతో కూడిన కొలతలు, పరలోకం వెళ్లగోరినవారికి చాలినంత సిద్ధపాటు చేయబడిందని చాలినన్ని ఏర్పాట్లు చేయబడినవని గుప్తంచేస్తుంది. ఆహ్వానం ఎవనికైనా యియ్యబడవచ్చు: "**ఆత్మయు** పెండ్లి కూమార్తెయు 'రమ్ము' అని చెప్పుచున్నారు; వినువాడును 'రమ్ము' అని చెప్పవలెను; దప్పిగొనినవానిని రానిమ్ము; ఇచ్ఛయించువానిని జీవజలమును ఉచితముగా పుచ్చుకొననిమ్ము" (22:17).

పట్టణమంతటికి సంబంధించి యింకొక వివరం యివ్వబడింది: 18 వచనం యిలా చెప్తుతుంది: "పట్టణము స్వచ్ఛమగు స్ఫటికముతో సమానమైన శుద్ధసువర్ణముగా ఉన్నది" (18బి వ.) "పట్టణపు రాజవీధి శుద్ధ సువర్ణమయమై స్వచ్ఛమైన స్ఫటికమును పోలియున్నది" (21బి వ.). అది రత్నమువలె మెరయు బంగారమా? "గాజువలె అటుది యిటు, యిటుది అటు" కనబడే బంగారమా? భూసంబంధమైన నిర్మాణపు మెటీరియల్‌తో కూడింది పరలోకం కాదు. బంగారం ఎలా విలువైనదో స్ఫటికము ఎంత పవిత్రమైనదో పరలోకము అట్టిది అని ప్రకటింపబడింది.

## సంరక్షించు ప్రాకారము (21:12ఎ, 14, 17, 18ఎ, 19, 20)

తరువాత యోహానుయొక్క దృష్టి పట్టణపు ప్రాకారమువైపు మళ్లించబడింది. మొదటి శతాబ్దంలో, ప్రతి గొప్ప పట్టణానికి సంరక్షించు ప్రాకారాలు ఉండేవి. అలాగే పరలోక పట్టణమునకు "ఎత్తయిన గొప్ప ప్రాకారమును" ఉండెను (12ఎ వ.).

బంగారు కొలకర్ర తీసికొని, ఆ దూత "ప్రాకారమును కొలువగా అది మనుష్యుని కొలత చొప్పున నూట నలుబదినాలుగు మూరలైనది"[19] (17 వ.; NIV). మోచేయినుండి మధ్యవ్రేలి కొనవరకుగల దూరాన్ని మూర అని అంటారు (రమారమి ఒకటిన్నర అడుగు). ఆ గోడ "డెబ్బది రెండు గజములని" NASB అంటుంది.[20] డెబ్బై రెండు గజముల ఎత్తు

లేక డెబ్బై రెండు గజముల మందమా? గోడ డెబ్బై రెండు గజముల మందము అని NIV అంటుంది. కాని అది దాని ఎత్తుగా ఎక్కువమంది రచయితలు అనుకుంటారు. అటైనా, యిటైనా సమస్యలేదు.[21] ఇంతకు ప్రాముఖ్యమైనదేమంటే, పరిపూర్ణత యొక్క సింబల్ ఉపయోగింపబడింది. పన్నెండును పన్నెండుచేత హెచ్చించితే ఆ పట్టణము పరిపూర్ణమైన భద్రతను అనుభవించింది.

పట్టణము వలెనే (21:11), దాని ప్రాకారము కూడ సూర్యకాంతముతో కట్టబడెను (18ఎ వ.).[22] భూసంబంధము కాని ప్రకాశముతో ధగధగ మెరుస్తూ ఉంది.

ఆ ప్రాకారము యొక్క అబ్బురమైన లక్షణము ఆ ప్రాకారము యొక్క పునాదులు. పట్టణ ప్రాకారానికి సహజంగా ఒక పునాది ఉంటుంది. కాని ఈ ప్రాకారానికి "పన్నెండు పునాది రాళ్లున్నాయి." మరియు "ఆ పునాదులపైన గొఱ్ఱెపిల్ల యొక్క పన్నిద్దరు అపొస్తలుల పంద్రెండు పేళ్లు[23] కనబడుచున్నవి" (14 వ.). "క్రీస్తుయేసే ముఖ్యమైన మూలరాయియై యుండగా, అపొస్తలులును, ప్రవక్తలును వేసిన పునాదిమీద" క్రైస్తవ్యం కట్టబడుతున్న సంగతి యిది జ్ఞాపకం చేస్తుంది (ఎఫెసీయులకు 2:20).

పైగా, ప్రాకారముయొక్క పునాది సహజంగా ఉపరితలం క్రింద ఉంటుంది. కాని ఈ పునాది రాళ్లు కన్పించేలా ప్రదర్శించబడ్డాయి, "ప్రాకారపు పునాదులు అమూల్యమైన నానావిధ రత్నములతో అలంకరింపబడియుండెను" (19ఎ వ.).[24] ఇంతటి గంభీరమైన ప్రదర్శనను ఊహించడానికి ప్రయత్నించు (19బి, 20 వచనాలు). సూర్యకాంతము యొక్క పచ్చదనము, నీలము, యమునారాయి, పాల గోధుమరంగు, పచ్చ లైట్‌గ్రీన్, తెల్ల దనపు వైడూర్యము, ఎరుపురంగైన కెంపు, ఎల్లోయిష్ గ్రీన్ సువర్ణ రత్నము, వైలెట్‌గా ఉండే గోమేధికము, పసుపు వర్ణమైన పుష్యరాగము, గోల్డెన్ గ్రీన్ అయిన సువర్ణ సునీయము. నీలిరంగులో ఉండే పద్మరాగము, వైలెట్ రంగులో ఉన్న "స్వప్న రాయి" కాంతిచే, సుగంధములచే నీ చూపు చెదరగొట్టబడుతూ ఉంటుంది. అపొస్తలుల బోధకును, మాదిరికిని ఎంతటి మహాత్కరమైన శ్లాఘ్యం యివ్వబడింది!

## ఆశ్చర్యమైన గుమ్మములు (21:12బి, సి, డి, 13, 21ఎ)

ప్రాకారములో ఉన్న ద్వారములను కూడ యోహాను వర్ణించాడు. యోహాను దినాల్లో పట్టణానికి సాధారణంగా ఒకే గుమ్మం ఉంటుంది. అది రాత్రులందును, పట్టణముపై దాడి జరిగినప్పుడును మూయబడియుంటుంది. నూతన యెరూషలేము యొక్క ప్రాకారమునకు "పంద్రెండు గుమ్మములున్నాయి" (12బి వ.): "తూర్పువైపున మూడు గుమ్మములు, ఉత్తరపువైపున మూడు గుమ్మములు, దక్షిణపువైపున మూడు గుమ్మములు, పశ్చిమపువైపున మూడు గుమ్మములు" (13 వ.). పన్నెండు గుమ్మాలున్నాయనడంలో, "పరలోకానికి వెళ్లడానికి అనేక మార్గాలున్నాయని" యిందులో గుప్తం చేయబడలేదు. "నేనే మార్గమును" అని క్రీస్తు ప్రభువు అన్నారు (యోహాను 14:6). పైగా, "పన్నెండు" అనే సంఖ్య మరల పరిపూర్ణతను సూచిస్తుంది. సిద్ధపడడానికి యిష్టపడేవారికి ఎంతో గొప్ప అవకాశం యివ్వబడింది. తూర్పు, ఉత్తరం, దక్షిణం, పడమరలలో గుమ్మాలు తెరువబడి

యున్నాయనడంలో క్రైస్తవ్యం యొక్క సార్వత్రికమైన వర్తింపు తెలుపబడింది. మనుష్యులు భూమియొక్క నలుదిశలనుండి వస్తారు (మత్తయి 28:19; అపొస్తలుల కార్యములు 1:8).[25]

ఆ గుమ్మములయొద్ద "పన్నిద్దరు దేవదూతలుండిరి" (ప్రకటన 21:12సి). అయోగ్యులు లోపలికి ప్రవేశింపకుండునట్లు వారు అక్కడ నిలువబెట్టబడ్డారా? ఒకవేళ అదే కారణమైయుండవచ్చు (21:27; 22:15). మరోవైపు, "రక్షణయను స్వాస్థ్యము పొందబోవువారికి పరిచారముచేయుటకై పంపబడిన సేవకులైన ఆత్మలని" దూతలు వర్ణించబడ్డారు (హెబ్రీ 1:14). ఆత్మలు రక్షింపబడినప్పుడు, దేవదూతలు కూడ ఆనందిస్తారు (లూకా 15:7, 10), మరియు లాజరును దేవదూతలు అబ్రాహాము రొమ్మును ఆనుకొనుటకు కొనిపోయారు (లూకా 16:22). "భళా, నమ్మకమైన మంచి దాసుడా ..." అని ఎవరిని గూర్చి చెప్పబడుతుందో వారిని ఆహ్వానించే అధికార పూర్వకమైన వర్గం కావచ్చు (మత్తయి 25:23)!

"ఇశ్రాయేలీయుల పండ్రెండు గోత్రముల[26] నామములు" ఆ గుమ్మముల మీద వ్రాయబడియున్నవి (21:12డి).[27] ప్రకటనలో "పండ్రెండు గోత్రములు" అనేవి ఆత్మ సంబంధమైన ఇశ్రాయేలీయులకు సూచనగా వాడబడినందున (సంఘము; 7:4–8)[28] మరియు ప్రకటన యొక్క ప్రాథమిక ఉద్దేశం శ్రమపెట్టబడుతున్న క్రైస్తవులను ఆదరించడం లేక ప్రోత్సహించడమైయున్నందున, ఈ పదము క్రైస్తవులను సూచింపవచ్చు. యుగములన్నిటిలో నమ్మకమైనవారు పరలోకంలో ఉంటారని దీన్ని దృష్టింపవలసి యుంటుంది. (హెబ్రీయులకు 11:39, 40 చూడు.)

గుమ్మములయొక్క ఆశ్చర్యకరమైన విశేషం అవి రూపింపబడిన తీరు: "దాని పండ్రెండు గుమ్మములు పండ్రెండు ముత్యములు; ఒక్కొక గుమ్మము ఒక్కొక ముత్యముతో కట్టబడియున్నది" (ప్రకటన 21:21ఎ). అవి ("ముత్యముల గుమ్మములు" కాదు) ముత్యములచే కవర్ చేయబడిన గుమ్మాలు కావు. అవి ముత్యములు. ప్రాచీన ప్రపంచంలో ముత్యమనే అభరణాన్ని బహుగా యిష్టపడేవారు. (మత్తయి 13:46; 1 తిమోతి 2:9 చూడు.) చిటికిన వ్రేలిలో రమారమి చివరి భాగమందు 20 గ్రాముల ముత్యము ఖరీదు ఒకని భాగ్యమంత[29] – ఈ సైజులో కొన్ని ముత్యాలుంటే, అతడు జీవితంలో పని విరమణ చేయవచ్చు. అలాటప్పుడు, పన్నెండు మహా ముత్యాలు, పట్టణపు గవినిగా చేయబడే పరిమాణమంత అంటే ఎంతో ఊహించు![30]

## ముగింపు

మన లేఖనంలో ఉండే వర్ణనను అక్షరార్థంగా తీసికోవాలా? అక్షరార్థం చెప్పేవారిని తప్పని నిరూపించడానికి Charles Spurgeon పట్టణపు గుమ్మాన్ని రూపించడానికి అవసరమయ్యే ఆలిగవ్య సైజును లెక్కలు కట్టాడు. ఆ తరువాత అంతటి పెద్ద ఆలిగవ్వను పెంచడానికి కావలసిన సముద్రము ఎంతదైయుండాలో ఊహించాడు.[31] ఈ రూప చిత్రాలు (మనకు తత్తరపుట్టించడానికి) మనలను నిశ్చేష్టులను చేయడానికి ఉద్దేశించబడ్డాయి –

ఎగశ్వాస కలిగించడానికి, మన తలలు ఊగించి, "పరలోకం దీనికంటెను అద్భుతమయ్యింది, అది ఎంత ఆశ్చర్యంగా ఉంటుందో గదా" అని మనం అనేలా చేస్తాయి.[32]

## సూచనలు

[1]Quoted in Herbert V. Prochnow, *A Dictionary of Wit, Wisdom, & Satire* (New York: Popular Library, 1964), 129. [2]"Home, Sweet Home," from the opera *Clari, the Maid of Milan* (1823). Quoted in John Bartlett, *Bartlett's Familiar Quotations,* 16th ed., gen. ed. Justin Kaplan (Boston: Little, Brown and Co., 1992), 405. [3]James Rowe, "Home of the Soul," *Songs of Faith and Praise,* ed. Alton H. Howard (West Mornoe, La.: Howard Publishing Co., 1994). [4]ఈ మొదటి రెండు ప్రశ్నలు సేకరింపబడింది: Jimmy Jividen, "Homesick for Heaven," *Abilene Christian University Lectures* (1980): 54. [5]మేరీ కథ సేకరింపబడింది: W. B. West Jr., *Revelation Through First-Century Glasses,* ed. Bob Prichard (Nashville: Gospel Advocate Co., 1997), 150. [6]సంఘము గొఱ్ఱెపిల్ల యొక్క భార్య (ఎఫెసీయులకు 5:22–32 చూడు). 21:2, 9లో "పెండ్లికుమార్తె" పరలోకములో మహిమపరచబడి సంఘాన్ని సూచిస్తుందని అనుకున్నాడు "సమస్తమును నూతనమైనవి" అనే పాఠంలో 21:2 మీద నోట్సు చూడు. మరోసారి, ప్రజలు (సంఘము)కును స్థలము (పరలోకము)నకును మధ్య వ్యత్యాసం చేయడం కష్టం: పెండ్లి కుమార్తెను చూపుతానని దూత యోహానుకు మాట యిచ్చాడు (9 వ.), కాని అతడు అతనికి పట్టణాన్ని చూపాడు (10 వ.). [7]యోహాను శరీరంగా కొనిపోబడ్డాడని దాని అర్థం కాదు. అతని ఆత్మ పరిశుద్ధాత్మ యొక్క వశంలో ఉన్నాడు. "ప్రకటన, 1లో" "మనుష్య కుమారుని పోలిన ఒకడు" అనే పాఠంలో 1:10 మీద నోట్సు చూడు. [8]యెహెజ్కేలు 40:2లో వర్ణింపబడిన సంఘటనతో పోల్చు. మహా బబులోను చూడడానికి యోహాను అరణ్యానికి కొనిపోబడ్డాడు, కాని నూతన యెరూషలేమును చూడడానికి అతడు పర్వతం మీదికి కొనిపోబడ్డాడు. [9]ఇది దిగి వస్తున్న రెండవ పట్టణం కాదు, లేక రెండవ సారి దిగివచ్చే అదే పట్టణమూ కాదు, 21:2లో పలుకబడిన సంఘటనయే. ప్రకటనలో తరుచుగా అదే సంభవం ఒకటికంటె ఎక్కువసార్లు పలుకబడుతుంది (14:8 మరియు 18:2; 9:20 మరియు 16:9లను చూడు). "పరలోకమందలి దేవుని యొద్దనుండి దిగివస్తున్నదానికి" సంబంధించిన ప్రాముఖ్యతకు, 21:2 మీదనున్న రిమార్కులను చూడు. [10]ప్రకటన, 2లో కన్పించే సూర్యకాంతముపై నోట్సు చూడు.

[11]యెహెజ్కేలు 40:3 చూడు. ముందుగా, దేవాలయాన్ని కొలవడానికి యోహానుకు కొలకర్ర యివ్వబడింది (11:1) "*కొలకర్ర*" (stick) దాని ఉద్దేశం కాపుదల కాదు. ప్రకటన, 3లో 11:1పై నోట్సు చూడు. 21వ అధ్యాయంలో కొలత *బంగారు* కొల కర్రతో చేయబడింది. పరలోకం యొక్క వైభవాన్ని చూపడానికి. [12]ప్రకటన, 4లో కన్పించే "కోత కాలము" అనే పాఠంలో *stadion* and *stadia* అనేదానిపై నోట్సు చూడు. [13]రోమా కొలమానాన్ని మైళ్లలోనికి మార్చడంవలన లేఖనాన్ని అర్థం చేసికొనడానికి NASB ప్రయత్నించింది. అయితే, సంఖ్యల్లోని సింబాలిజాన్ని యిది పాడుచేస్తుంది, "1500ల్లో" సింబాలిక్ సిగ్నిఫికెన్స్ ఏమీ లేదు, కాని "12000ల్లో" ఉంది (దీన్ని తరువాత పాఠంలో చూస్తాం). [14]Leon Morris, *Revelation,* rev. ed., The Tyndale New Testament Commentaries (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1987), 244. శ్రోతలకు పరిచయమైనదానిని ఉదహరించు. [15]Burton Coffman, *Commentary on Revelation* (Austin, Tex.: Firm Foundation Publishing House, 1979), 494. శ్రోతలకు సంబంధించినదానిని వివరించు. [16]ప్రకటన, 1లో కన్పించే "ముఖ్యమైన సూచనలు, ఆశ్చర్యకరమైన గురుతులు" అనే పాఠంలో "12" దాని హెచ్చవేతలకు సంబంధించిన నోట్సు చూడు. [17]సంఖ్య "పండ్రెండు వేలు" పండ్రెండును వెయ్యితో హెచ్చించితే వస్తుంది. వెయ్యి అంటే, 10x10x10 ("పది" సంపూర్ణతకు సింబలైయుంది). [18]లేఖనం కోరినదానికి పిరమిడ్ సరిపోయింది కాని, ఘనపరిమాణము సరిగా సరిపోయింది. ఘన పరిమాణ రూపం పట్టణంలా కన్పించదు గనుక Brian Watts గీచిన పట్టణం యొక్క లోతు వెడల్పుల పటాన్ని నేను గీయమన్నాను. చిత్ర లేఖన ప్రయాసల్లో లోపాలను క్షమించగోరతాను. [19]"మనుష్యుని కొలతచొప్పున కొలచినా అది దూతకొలతయే" అంటే "యోహాను పాఠకులకు పరిచయంలేని పరలోకపు కొలత" విధానాన్ని దూత వాడలేదని తెలుస్తుంది. [20]మరల, NASB ఉపయోగించబడిన సింబాలిక్ సంఖ్యను పాడుచేస్తుంది.


[21]చిత్రించడం సరిగా వల్లపడదు సరిగదా, సంఖ్యలు సింబాలిక్ అయ్యున్న కారణాన అది అప్రాముఖ్యం. [22]ఈ వర్ణనను యెషయా 54:11, 12తో పోల్చు. [23]"పౌలు విడిచిపెట్టబడ్డాడా" అని అర్థంలేని కలతను కొందరు కనుపరచారు. "పన్నిద్దరు అపొస్తలులంటే," అపొస్తలులందరు అని అర్థం. "పండ్రెండు" అనేది బహు విశేషంగా ఈ భాగంలో వాడబడింది. [24]ఈ ఆభరణముల జాబితాచే కామెంటేటర్స్ ఆకర్షితులయ్యారు. ఈ జాబితా పరిష్కరించవలసిన చిక్కు ముడిగా అనేకులు భావించారు. వీటిలో ఎనిమిది రాళ్లు ప్రధాన యాజకుని న్యాయ విధాన పతకములో ఉన్నట్టు కనుగొన్నారు (నిర్గమకాండం 28:15-21). ఆ దినాల్లో ఈ రాళ్లను మూఢనమ్మకాలతో కొందరు త్రిప్ప ప్రయత్నించారు. ఆ దినాల్లో ఏకాభిప్రాయం లేనందున, ఏ రాళ్ళు దేనికి అర్థమో మనకు తెలియదు. అవన్ని ప్రదర్శించడంలో కన్పించబడే మొత్తంమీద ప్రభావాన్నేగాని "ఎక్కువ లోతుగల" ప్రాధాన్యతను కొందరు వెదక ప్రయత్నించారు. జాబితాలోని రంగులు నూటికి నూరు పాళ్లు ఖచ్చితమైనవి కాకపోవచ్చు. అయితే కంటికి బహు ప్రియమైనవిగా అవి ఆధారపడి ఉంటాయి. [25]నాలుగు దిశలను చూపడంలో మానవాళినందరిని తరచుగా చూపబడుతున్నాయి. "ముఖ్యమైన సూచనలు, ఆశ్చర్యకరమైన గురుతులు" అని "ప్రకటన, 1లో" "4" సంఖ్య యొక్క ప్రాముఖ్యతను కనుగొను. [26]పండ్రెండుమంది అపొస్తలులలో పౌలు చేర్చబడలేదని గాని, లేవి గోత్రము 13వ గోత్రమని అనడంలోగాని అర్థం లేదు. పండ్రెండు గోత్రములంటే గోత్రములన్ని అని అర్థం. [27]యెహెజ్కేలు 48:30-35లోని గుమ్మముల వర్ణన చూడు. [28]ప్రకటన, 2లో కన్పించే 7:4-8పై నోట్సు చూడు. [29]వివరించడానికి "ఒక రాతి సైజ్‌ను" ఉపయోగించు. [30]వేదనచే తయారయ్యే ఒక అభరణము ముత్యమని అనేకమంది రచయితలు వర్ణిస్తారు. ఆలిగవ్వలోనికి యిసుకు ముక్క పోయిందని దానివలన భయంకరమైన వేదన అనుభవిస్తుందని, ఆ వేదన పోగొట్టుకొనడానికి దానిలోనుండి ఉబికే ద్రవమే గట్టిపడుతుందట. అందువలన పరలోకానికి పాలుండే శ్రమ కలుగుతుందని, యేసుయొక్క శ్రమ, ఆయన మార్గాల్లో నడిచే వారికి శ్రమ. ఈ ఉదాహరణకు బైబలు ఆధారం ఉన్న లేకపోయినా, యిది ఆలోచనను రేకెత్తిస్తుంది.

[31]H. L. Ellison, *1 Peter-Revelation*, Scripture Union Bible Study Books Series (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1969), 88నుండి సేకరింపబడింది. [32]నీవు ఈ పాఠాన్ని ప్రసంగంగా ఉపయోగించితే, పరలోకపు గృహము కొరకు సిద్ధపడేలా నీ శ్రోతలను ప్రోత్సహించు. ఇది ఎలా చేయాలి అనే దానికొరకు, క్రైస్తవుడయ్యేదానికి విశ్వాసము విధేయత కావాలని లేక లోపమున్న దేవుని బిడ్డ పునరుద్ధరింపబడాలని చెప్పు. నీ హెచ్చరికలో భాగంగా, 1 యోహాను 3:2, 3ను, హెబ్రీయులకు 12:14ను ఉపయోగింపవచ్చు.

---

## రివ్యూ మరియు చర్చ కొరకైన ప్రశ్నలు

1. "గృహము" అనే పదం నీవు విన్నప్పుడు ఏమి ఆలోచిస్తావు? "పరలోకము" అనే మాటను నీవు విన్నప్పుడు ఏమి ఆలోచిస్తావు?
2. పరలోకాన్ని వర్ణించడానికి సింబాలిక్ భాష ఎందుకు వినియోగించబడింది? ఈ వర్ణనకంటె పరలోకం ఎక్కువ అద్భుతంగా ఉంటుందా ఉండదా?
3. "12" అనే సంఖ్యయొక్క సింబాలిక్ ప్రాముఖ్యత ఏమి? ఈ పాఠములో "12" అనే సంఖ్య ఎన్నిసార్లు కన్పించింది? "12తో" కాంబినేషన్లు యిందులో వాడబడ్డాయి?
4. పరలోకపు పట్టణము ఎత్తు, వెడల్పు, పొడవు ఒకే కొలతలు కలిగియుండడంలో గల వాస్తవం యొక్క ప్రాధాన్యత ఏమి?
5. ముత్యము గుమ్మములుగా ఉపయోగించడంలో గల ప్రత్యేక ప్రాధాన్యత ఏమి?
6. 21:22-22:5లో పరలోకాన్ని గూర్చి వివరాలను ముందుగా వీక్షించు. పరలోకపు లక్షణాల్లో నీకు అతి శ్రేష్ఠంగా ఉన్నదేమి!
7. పరలోకానికి వెళ్లడానికి నీవు ఎలా సిద్ధపడతావు?



యెరూషలేమను పరిశుద్ధ పట్టణము, పరలోకమందున్న దేవుని యొద్దనుండి దిగి వచ్చుట (21:10)